# మహాప్రభువుల కథ

## గంటి రమాదేవి

ముఖ్యమంత్రికి జబ్బుచేసింది. మామూలు జ్వరం, జలుబుతో ప్రారంభమై, జలగలాపట్టుకుని వదలకుండా పీక్కు తినేస్తోంది.

బ్లడ్‌టస్ట్, సీరముకల్చర్, సెరిబ్రో స్పైనల్ ఫ్లూయిడ్ టెస్ట్, బోన్ మారోటిష్యూ టెస్ట్, డిఫెరెన్షియల్ కౌంటూ, టోటల్ కౌంటూ పూర్తి చేశారు... రిజల్ట్! ఎన్.ఎ.డి (NAD) నో యబ్‌నార్మాలిటీ డిటెక్టెడ్!

రాష్ట్ర ప్రజలంతా గగ్గోలు పడిపోతున్నారు. పేదల పాలిట కల్పతరువు, ఆశ్రితుల పాలిట వటవృక్షం, మేరువగ గంభీరుడు, బృహస్పతిలాంటి మేధావి, ఆదిశేషుడిలాంటి ఓర్పున్న వాడు, పైగా అవినీతి అంటే అర్థం తెలియని వాడు, ప్రజల అశేష తపస్సు ఫలితంగా దేముడు పంపిన ముఖ్యమంత్రి మంచమెక్కితే, ఆ ప్రజల ఆవేదన వర్ణనాతీతం కదూ!

ఆనంద పడ్డ వాళ్ళూ లేక పోలేదు. గోతికాడ గుంటనక్కలా కూచున్న అపోజిషన్ వాళ్ళు, నెంబరు టూ క్రింద వుండి నెంబరు వన్‌కి ఎగబ్రాకాలని దుస్సహనంతో వున్న 'మన' పార్టీ వాళ్ళు.

ఏం జబ్బో తెలియదు. మందులు గుప్పిస్తూనే వున్నారు...

నాలుగు రోజులైంది.

జ్వరం తగ్గలేదు!

అసెంబ్లీలో మంత్రులంతా మూసి వచ్చారు!

బంగారం రంగులో మెరిసే ముఖ్యమంత్రి ముఖం, కగ్గిపోయిన కంచుగంటలా, ఆరిపోయిన దివిటీలా అయిపోయింది.

అయిదో రోజు!

జ్వరం ఎక్కువైంది!

అప్పుడు 'ప్రెస్' మేల్కొంది!

అసలీ 'ప్రెస్' కుంభకర్ణుడి లాటిది. నిద్రపోతూ వుండి అతికష్టంమీద మేల్కొంటుంది. ఒకసారి నిద్రలేచిన తర్వాత, ఇక, కంప్యూటర్‌లో దారాన్ని లక్షలరెట్లు పెద్దదిచేసి చూపినట్టు, డిటెక్టుచేసి, ఎన్‌లార్జ్‌చేసి, ఉసిరికాయని మేరుపర్వతంలా భ్రమింపచేస్తుంది. అదో జయంట్ వీల్... కదల్దు... కదిలితే ఆపడం కష్టం!

ఆ 'ప్రెస్' రంగంలోకి దిగింది.

రోజూ ముఖ్యమంత్రి గురించి వార్తలు! ఫోటోలు! ఇంటర్వ్యూలు! వ్యాసాలు!

మెడికల్ బులిటెన్స్!

అంతవరకు హాస్పిటల్ స్టాఫ్‌కితప్ప తెలియని డాక్టర్ శివరావు 'ప్రెస్' ధర్మమా అని ఆలిండియా ఫిగరైపోయాడు. డాక్టర్ శివరావు ముఖ్యమంత్రిని 'ట్రాప్' చేస్తున్నాడు.

ముఖ్యమంత్రికి డా. శివరావు తప్ప ఏ డాక్టరు అక్కర్లేదంట. అదీ ఆ డాక్టర్ కెపాసిటీ! ఏడోరోజు!

మంచుదిమ్మల మధ్య పడుకోబెట్టినా జ్వరం తగ్గడం లేదు. నిమిషాల్లో మంచు కరిగిపోతోంది. ఎక్కడ్నుంచి పుడుతోందో ఆ అగ్గి! ఖాండవ వనం ముఖ్యమంత్రి శరీరమైతే, దాన్ని దహించేది జ్వరం!

వేలాది మంది ముఖ్యమంత్రి అభిమానులు, పార్టీ కార్యకర్తలు జ్వరం వార్తతెలియగానే రాజధాని వచ్చేశారు.

రేస్‌కోర్సు, పబ్లిక్ పార్కులు, జిల్లాల నుంచి తాలూకాలనుంచి వచ్చిన జనంతో నిండిపోయాయి. విషాదానికి మారుపేరులా వున్న ఆ జనసందోహం గంటగంటకీ ముఖ్యమంత్రి ఆరోగ్యం గురించి ఆందోళన పడుతోంది. కేంద్రంలో సంచలనం కలిగించిదీ వార్త! కావాలంటే ఢిల్లీనుంచి స్పెషలిస్టులను పంపుతామని, విదేశాలకు వెళ్ళాలంటే ఏర్పాట్లు చేయిస్తామని ముఖ్యమంత్రికి వార్త అందింది.

డాక్టర్ శివరావును మించిన డాక్టరు ఎవరూలేరన్న ముఖ్యమంత్రి నిశ్చితాభిప్రాయాన్ని, ఆయనకు అత్యంత ప్రీతిపాత్రుడు, సన్నిహితుడూ అయిన సెక్రటరీ తిరిగి జవాబుగా పంపించాడు. ముఖ్యమంత్రి తన స్వశక్తితోనే ఏదైనా సాధిస్తారని, ఎవరి సహాయమూ అర్థించరని సవినయంగా మనవి చేశాడు.

తొమ్మిదోరోజు!

ముఖ్యమంత్రి జ్వరం తగ్గలేదు. డాక్టర్ శివరావు వైద్యం కొనసాగుతూనే వుంది. కొన్ని కొత్త పరీక్షలు చేసినట్టు, మర్నాటికి ఫలితాలు తెలుస్తాయని ప్రకటించాడు.

జిల్లాలనుంచి మరికొంత మంది జనం లారీల్లో రాజధాని కొచ్చేసారు. రోడ్ల మీద, మైదానాల్లో, పార్కుల్లో, పేవ్‌మెంట్లమీద ఎక్కడ చూసినా జనమే!

పత్రికలు సాయంత్రం 'స్పెషల్స్' రిలీజ్ చేస్తున్నాయి. అవి బజారులోకి వచ్చీ రాకముందే "హాట్‌కేక్స్"లా ఎగిరిపోతున్నాయి.

ముఖ్యమంత్రి జ్వరం తగ్గలేదు కాని స్పృహపోలేదు. జిల్లాల నుంచి, తాలూకాల నుంచి వచ్చిన అభిమానులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు, పేపర్ల ద్వారా!

పదో రోజు పేపర్లలో—

పిడుగులాటి వార్త!

డాక్టర్ శివరావు పరీక్షలో ఏమీతేలలేదు. ముఖ్యమంత్రి జబ్బు తగ్గేఆశలేదు. దాని క్రిందే మరో వార్త!

మంత్ర తంత్ర వేత్త, పంచభూత జనితమైన శరీరాన్ని శాసించగల మునీశ్వరులు(H.H.)హిస్ హోలీనెస్ "ది లోకగురు లోక్‌నాథ్" ఛాలెంజ్!

---

### కథ వెనుక కథ

చీమలకి హైపోక్రసీ వుందా?

చీమలకు శ్రమ జీవులని బిరుదుంది. అయినా అవి చీమల్లో ఆవుల్లాటి వాటిని పెంచి వాటి శ్రమను స్వంతం చేసుకుంటాయి. ఆ పాడి చీమల శ్రమను అనుభవిస్తూ "శ్రమజీవుల"ని బిరుదూ స్వంతం చేసుకున్నాయి.

డార్విన్స్ తర్వాత అంత "ఇంటెలిజెన్సు" వున్నవి చీమలు. అందుకే అంత చిన్నవైనా ఎన్నో పెద్ద జీవుల మధ్య మన గలుగుతున్నాయి.

వాటికి 'ఇంటెలిజెన్సు'తో పాటు, హైపోక్రసీ తెలుసుండి, పోలిటిక్సుతో పరిచయం వుండి వుంటే! మనుషుల్ని వాళ్ళకి తెలీకుండా తినేసి వుండేవా?


ఆ ఆలోచనే ఈ కథకు ఆధారం!

—గంటి రమాదేవి

అడ్రసు: జి. రమాదేవి, కేరాఫ్. జి.ఎస్.శర్మ, 50, విమాన్‌నగర్, సికిందరాబాద్ – 500 003.

---

జనం తేలిగ్గా వూపిరి పీల్చుకున్నారు. ఆ రాత్రి ముఖ్యమంత్రి హాయిగా నిద్రపోయారు. తెల్లవారేసరికి జ్వరం పూర్తిగా తగ్గింది. జనంలో ఆనందం. కోలాహలం వేటలు తెగాయి. హోటళ్ళలో, సినిమాల్లో విపరీతమైన రద్దీ!



ముఖ్యమంత్రిది శరీరంలో జనించినది రోగం కాదని!

అది మందుల వల్ల తగ్గదని!

మంత్ర తంత్రాలతో ముఖ్యమంత్రిని బాగుచేయగల సమర్థుడు ఈ లోకంలో తనొక్కడేనని!

ఈ వార్తకు ప్రతిస్పందనగా, సాయంత్రం పేపర్లో, డాక్టరు శివరావు కోపంగాచేసిన వ్యాఖ్యలు రెండు పేజీలనిండా ప్రచురింపబడ్డాయి. ఈ స్వాములు మోసగాళ్ళని, వీటిల్లో ముఖ్యమంత్రికే మాత్రం నమ్మకం లేదని! ఆయన చిన్నప్పట్నుంచి తన శ్రమని నమ్ముకున్న మనిషని, రెవెన్యూఆఫీసులో గుమాస్తాగా చేరి, స్వశక్తితో రాజకీయాల్లో చేరి, ప్రజల అభిమానంతో, సముద్రంలో లేచిన పెనుకెరటంలా విరుచుకుపడి, ముఖ్యమంత్రి స్థానాన్ని అవలీలగా చేజిక్కించుకున్న మేధావి అని.

ఆ సాయంత్రం పత్రికాఫీసు వద్ద మొదలైంది కలకలం.

'స్వామిజీ ముఖ్యమంత్రికి వైద్యం చెయ్యాలి!'

'డాక్టర్ శివరావు తన చికిత్స మానుకోవాలని.'

జనం పెళ్ళున ఒక్కగొంతుతో అరిచిన అరుపుకు రాష్ట్రం దద్దరిల్లింది!

స్వామిజీ ఒక్కరోజుల్లో పాపులర్ అయిపోయాడు!

జనంలో అసహనం ఆందోళన!! ముఖ్యమంత్రి ఇంటిముందు ధర్నాలు! ఆందోళనలు.

అప్పుడొచ్చింది ఓ వార్త!

మండుటెండల్లో మల్లెల వానలా!

పెనంలా వేగుతున్న శరీరానికి, తుషార బిందువుల్లా!

స్వామిజీని చూడడానికి ప్రజల కోరిక మీద ముఖ్యమంత్రి అంగీకరించారు.

పెద్దపెట్టున హర్షధ్వానాలు.

ఆ తర్వాత ఉప్పెనలా వార్తలు!

స్వామిజీ తన చెయ్యి ముఖ్యమంత్రిమీద వుంచారు.

ఆయన కళ్ళలోకి చూసారు.

"అబ్బ! చలి" అన్నారు ముఖ్యమంత్రి. మంచుగడ్డలు తీయించేసారు.

దుప్పట్లు కప్పారు.

ముఖ్యమంత్రికి చెమటలుపట్టాయి. ఓ గంట తర్వాత ముఖ్యమంత్రి జ్వర తీవ్రత తగ్గింది.

జనం తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నారు. ఆ రాత్రి ముఖ్యమంత్రి హాయిగా నిద్రపోయారు. తెల్లవారేసరికి జ్వరం పూర్తిగాతగ్గింది. జనంలో ఆనందం. కోలాహలం. వేటలు తెగాయి. మధువాహిని పారింది. హోటళ్ళల్లో, సినిమాల్లో విపరీతమైన రద్దీ!

మూడో రోజు ముఖ్యమంత్రి తన ఇంటి డాబా మించి అందరికీ దర్శనమిచ్చారు. తనకిక బాగుందని, ఎవరిళ్ళకు వాళ్ళను వెళ్ళి, వదిలేసొచ్చిన పనులు చూసుకోమని ఆయన అర్థించారు. అంతటితో అయిపోలేదు.

ఆయన తన వెనకనిలబడ్డ స్వామీజీని ప్రక్కకు పిలిచారు.

ఆయనకు పాదాభి వందనంచేశారు.

అప్పుడు ఎన్నో వందల ఫోటోలు. వీడియో కెమెరాలు గిర్రున ఫిల్ములుతిప్పాయి. స్వామీజీ గంభీరంగా అందరికీ ఆశీర్వాదం చెప్పారు.

డా. శివరావు ఆయనకు సాష్టాంగ నమస్కారం చేశారు.

ముఖ్యమంత్రి ఆ తర్వాత ఇలా అన్నారు.

"నేనూ నమ్మేవాడ్నికాదు. ఇప్పుడు స్వానుభవంతో తెలుసుకున్నాను. బ్రహ్మాండంలో ఈ భూమి ఒక రేణువు. ఇక మనమనగా ఎంత? ఏదో శక్తివుంది. ఆ శక్తిని ప్రేరేపించగల మహానుభావులూ వున్నారు. వీరికి మనం బదులుగా ఏమివ్వగలం? ఈ మహానుభావుడు మన మధ్య వుంటే! ఈ ఆలోచన రావడంతోనే నిర్ణయించుకున్నాను. వీరికి ప్రశాంతమైన కుటీరం ఒకటి కట్టించి ఇవ్వదలచుకున్నాను. మీరంతా నా వారు. మీ మంచికే నా జీవితం. ఈ స్వామీజీ ఇక ప్రజల పరంచేయాలని అనిపించింది. మీ గురించి ఎన్నోఎన్నెన్నో చేయాలని వుంది.

ప్రభుత్వ తరఫున వీరికి ఓ ఇరవై ఎకరాల భూమి ఇస్తే ఎలా వుంటుంది? వారు అక్కడ ప్రశాంతంగా తపస్సు చేసుకుంటూ వుంటారు. మీ కష్టాల్లో సేదదీరుస్తారు. ఈ విషయం మంత్రి మండలిలో ప్రస్తావించా ను. సోదరులంతా ఏకగ్రీవంగా 'ఓకే'

ఆంధ్రభూమి

సచిత్ర వారపత్రిక

❀ మీ కోసం ప్రత్యేకంగా ❀

గువ్వా గూడెక్కె

పాపా పాపా చావెపుడమ్మా

కోడాల కోడాల కొడుకు పెళ్ళామా

భస్మసింహాసనం

పాపాలభైరవుడు

లేడీ డాక్టర్

వైఫ్ డియర్ వైఫ్

పెళ్ళి పెడాకులూ

లవ్ — ఎ — ఫయిర్

* మీ అభిమాన రచయిత(్రు)లు *

పావనీ సుధాకర్

విజయలక్ష్మి మురళీధర్

మైనంపాటి భాస్కర్

శ్రీరంగం

ద్విభాష్యం రాజేశ్వరరావు

చక్కిలం విజయలక్ష్మి

ఎస్సార్ తురగా

డా. కె.వి.కృష్ణకుమారి

బొమ్మదేవర నాగకుమారి

* ఎవరెవరు ఏం రాస్తున్నారో వేరే చెప్పాలా! *


అన్నారు. ఇక మీ రేమంటారు?'' ముఖ్యమంత్రి జనం కేసి చూశారు.

''అలాగే చెయ్యాలి! అలాగే చెయ్యాలి!'' పెద్ద పెట్టున అరిచారు జనం.

పత్రికా విలేకరులు, ఫోటో గ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు వివిధ యాంగిల్సులో ఈ దృశ్యాన్ని చిత్రీకరించా రు.

స్వామి పర్ణశాల కట్టడానికి నిధులు విడుదలయ్యాయి. రాజధానికి ఇరవై ఎనిమిదో కిలోమీటరు రాయి దగ్గర తారు రోడ్లు చకచక తయారయ్యాయి. నిర్మాణ సామాగ్రి లారీల్లో వచ్చిపడ్డాయి. ముఖ్యమంత్రి జబ్బుపడ్డ అరవై ఆరో రోజున డాక్టర్ శివరావు, స్వామిజీ, ముఖ్యమంత్రి ఒక దగ్గర సమావేశమయ్యారు. ముఖ్యమంత్రి ముఖం బంగారంలా మెరుస్తోంది.

''డాక్టరు ఇరవై తొమ్మిదో రాయి దగ్గరున్న మన బంజరు రేటు ఎలా వుంది?'' ముఖ్యమంత్రి అడిగాడు.

నవ్వుతూ అన్నాడు డాక్టరు.

''ఎకరం నలభై చొప్పున వెయ్యి ఎకరం కొన్నాం. మీది ఎనిమిది వందలు. నాది రెండు వందలు. మీ అబ్బాయిలు, అమ్మాయిలు, కోడళ్ళు, కూతుళ్ళు, మనుమల పేరుమీద. మీ పెట్టుబడి ముప్ఫయి రెండు వేలు. ఇప్పుడు ఎకరం లక్ష దాటిపోయింది...''

''అంతా స్వామి మహిమ...'' ముఖ్యమంత్రి ఆకాశంకేసి చూసి అన్నాడు సంతృప్తిగా.

''అప్పుడే ఎక్కడ? స్వామీజీ ఆశ్రమం తయారయిన తర్వాత అక్కడో హైస్కూలు, కాలేజీ, హాస్పిటల్, టీచర్స్ ట్రైనింగ్ సెంటరు, ఐ.టి.ఐ పెట్టబోతున్నాం కదా! అప్పుడు ఎకరం పది దాటినా ఆశ్చర్య పోనక్కర్లేదు.. స్వామీజీ ఆశ్రమానికి అప్పుడే జనప్రవాహం మొదలైంది...''

''పగలే నక్కలు తిరిగే బంజరుభూమి ఇప్పుడు రద్దీగా వుండే పట్టణం...'' స్వామీజీ అన్నాడు.

''మీకేం తక్కువైంది...'' ముఖ్యమంత్రి అన్నాడు.

''అంతా కష్టపడ్డాం... మీరుమంచంలో పదిరోజులుపడుకుని జబ్బు నటించి డాక్టర్ తన పేరు ఫణంగాపెట్టి... ఇకముందు జనాన్ని బందీలుగా వుంచి నేమా...'' ముగ్గురూ మాట్లాడుకుంటూ వుండగా, ఆ వసారాలో గోడప్రక్కగా కొన్ని చీమలు పోతూవున్నాయి.

ముందు ఓ చీమ!

ఆ చీమ వెనక రెండు చీమలు! వాటిమధ్యలో ఒక చీమ!

ఆ మధ్యలో చీమ ఆవు చీమ.

ఆ చీమను ఆ మూడు చీమలు పెంచుతాయి. సాకుతాయి. పాలు పితికి ఆరగిస్తాయి.

ముందు ముఖ్యమంత్రి. ఆ వెనుక డాక్టరు శివరావు. మధ్యలో జిల్లాల నుంచొచ్చిన జనం. పదిరోజులు పనులు మానుకుని పడిగాపులుపడ్డ జనం!

తిండి తినక ఆదుర్దా పడ్డ జనం!

ముఖ్యమంత్రి దొంగజబ్బు నయమైందని తెలిసి వెర్రిగా సంబరపడ్డ జనం!!!

అది చీమ ఆవు!

ఇవి చీమ ఆవులు!

*